




# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 02 2025 సంపుటి :0 సంచిక : 112 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


# దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



## వేతన జీవులకు భారీ ఊరట

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

2

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1**

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు.

మిగతాది 2లో

## తెలుగు కోడలు నిర్మలమ్మకు.. తెలంగాణపై ప్రేమ లేదు.. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గాడిద గుడ్డు




తెలుగింటి కోడలు.. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ వరుసగా 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. తెలుగు కోడలైనా కాని.. తెలంగాణ ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు ( ఫిబ్రవరి 1) ప్రకటించిన బడ్జెట్ లో తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు బడ్జెట్ కేటాయించారన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ కేవలం బీహార్ ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని టీపీసీసీ చీఫ్ తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బడ్జెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బడ్జెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు.

నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు.

మిగతాది 2లో

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి

# ప్రత్యేక సమావేశం

### కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు.



మిగతాది 2లో

# మరీ ఇంత అన్యాయమా..?

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఏం ఆశించింది..? కేంద్రం ఏం చేసింది..?

**హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మరోమారు గుండు సున్నా దక్కింది. 2024 మాదిరిగానే 2025 కేంద్ర బడ్జెట్ లో కూడా తెలంగాణకు మరోసారి నిరాశే మిగిలింది. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 8 ఎంపీ సీట్లు తెలంగాణ ప్రజలు గెలిపించి ఇచ్చినా.. కేంద్రం ఆ కనీస కృతజ్ఞతను మరిచి మరోమారు మొండి చెయ్యే చూపింది. గతేడాది భంగపాటు ఎదురైనా ఈసారైనా తెలంగాణకు విభజన హామీలు, నిధులు దక్కుతాయని ఎదురుచూడగా.. మళ్లీ నిరాశే మిగిలింది.**



లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు కొత్తగా దక్కిందంటూ ఏమీ లేకపోగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్?లో భారీగా నిధులు కేటాయించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం గట్టిగానే కోరినా బడ్జెట్?లో ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.కేంద్రం నుంచి సుమారు రూ.30 వేల కోట్లను గ్రాంట్ల రూపంలో తెలంగాణకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ప్రభుత్వ పథకాలు సవ్యంగా అమలయ్యేందుకు, నిధులు లేమితో పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు రేవంత్ సర్కార్ కేంద్రాన్ని గ్రాంట్లను కోరింది. 2024-25 రాష్ట్ర బడ్జెట్ లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను రూ.21,636 కోట్లుగా ప్రభుత్వం చూపింది. అయితే.. గత 9 నెలల్లో కేవలం రూ.4,771 కోట్లు మాత్రమే కేంద్రం నుంచి తెలంగాణకు గ్రాంట్ల రూపంలో వచ్చాయి.

మిగతాది 2లో

## తెలుగు కోడలు నిర్మలమ్మకు.. తెలంగాణపై ప్రేమ లేదు.. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గాడిద గుడ్డు

మొదటిపేజీ తరువాయి
సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హెూదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు.. కిషన్‌రెడ్డి ఏం చెప్పారంటే?



దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు.

“ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.

తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు.. కేంద్ర బడ్జెట్. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈలకు బడ్జెట్‌లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్‌లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో

# దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

మొదటిపేజీ తరువాయి
నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫెనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీదేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# వేతన జీవులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది.

గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి 30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు.

ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు.‘ముందు విశ్వాసం-తర్వాతే పరిశీలన’ అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం‘ అని ఆర్థిక మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. ‘సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం‘ అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22

పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.

# మరీ ఇంత అన్యాయమా..?

మొదటిపేజీ తరువాయి
ఎప్పట్లాగే కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చే నిధులే తప్ప ప్రత్యేకంగా కేంద్ర బడ్జెట్?లో తెలంగాణకు దక్కిందేమీ లేదు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, స్కిల్స్, స్పోర్ట్స్ వర్సిటీ, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం సహా పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు కోరింది. బడ్జెట్ చూశాక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం కేంద్రం నుంచి రూ.14 వేల కోట్ల ఫండింగ్ కోరింది. దశలవారీగా అయినా ఈ నిధులను కేటాయిస్తే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ముందుకు వెళుతుందని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఆశించి భంగపడ్డ అంశాలివి:

కీలక ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్‌లో నిధులు ఆశించగా నిరాశే మిగిలింది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం.

గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు.

హైదరాబాద్ చుట్టూ రీజినల్‌రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది.

ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ (సీఎస్?ఎస్) నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్?లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. కేంద్ర బడ్జెట్ 2025లో తెలంగాణకు దక్కింది గుండు సున్నా.

## రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన (జె ఎస్ ఆర్)

**చిగురుమామిడి కరపత్రం ప్రతినిధి:-**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ మాజీ వార్డు సభ్యులు చేల్పూరి విష్ణమాచారి , కరోబర్ శంకరచారి ఎలక్ట్రిషన్ హరీష్ ల తండ్రి చేల్పూరి రామస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల వివరాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు వారి వెంట లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాసరావు రాజిరెడ్డి బందే ల శ్రీనివాస్ నరేందర్ రవి రాజు శ్రీను తదితరులు ఉన్నారు



## ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు సన్మానం.



**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**

ఖమ్మం పర్యటనలో భాగంగా శనివారం డాక్టర్ గోపీనాథ్ గృహముకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు లు వచ్చిన సందర్భంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాల తో సన్మానించారు . అనంతరం ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య , ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ గౌరవ అధ్యక్షులు గుడిపూడి కృష్ణ , ఉపాధ్యక్షులు గండమాల ప్రభాకర్ , ప్రధాన కారర్యదర్శి పాలకుర్తి భాస్కర్ , జాయింట్ సెక్రటరీ పణితి రమేష్ బాబు , బుర్రి నర్సింహారావు , కోశాధికారి ముత్తమల ప్రకాష్ , కమిటీ సభ్యులు దుంపల వినోద్ తదితరులు పాల్గొన్నారు....

## ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ స్వామి జయంతి

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**





త్రీ టౌన్ ప్రాంతంలో గల రంగనాయకుల గుట్ట నందు మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మార్కండేయ స్వామి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనందరం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఐకమత్యంతో ముందుకు సాగాలని వచ్చే సంవత్సరం వరకు మార్కండేయ స్వామి గుడి నిర్మాణం చేయటానికి కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగానీ ఉపేందర్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలు మరి కొండలరావు , యువజన విభాగా అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , రచ్చ శీను , మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత , వింజమూరు సంధ్యారాణి , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి అశోక్ , మరిపల్లి భాస్కర్ , భాను , మేక భీమయ్య మరియు భక్తులు అధిక సంఖలో పాల్గొన్నారు...

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కరపత్రం మర్కూక్ ఫిబ్రవరి 01,**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన మంగి ఎల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,బేతి మధుసూదన్ రెడ్డి,మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,మేకల శ్రీనివాస్,బాలస్వామి, బాయికాడి వెంకటేష్,తడెం బాబు,సాయికుమార్,నర్సింలు తో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రభుత్వ రంగాలని నిర్వీర్యం చేసి,ఢిల్లీ,బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్.

-కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం.
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు
-ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ.
-సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి,మోడీ దిష్టిబొమ్మ దహనం.



**కరపత్రం ఖమ్మం (జనవరి 01):**

నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలు మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు,తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ, మోడీ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి,వైద్య రంగానికి, ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని,యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, కార్పొరేట్ పెట్టుబడులను పెట్టే విధంగా రూపకల్పన చేశారని,బడ్జెట్ లో ముఖ్యంగా నిత్యవసర,పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి పేద ప్రజలపై తీవ్ర భారాలను మోప్పరని,బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం త్వరలో జరగబోవే డిల్లీ, బీహార్ ఎన్నికలలో బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి ఎన్నికలలో దొడ్డి దారిలో గెలవాలని పెట్టిన బడ్జెట్ లాగా ఉందని,బీజేపీ,యన్.డి.ఏ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ నిధులు కేటాయించారని,తెలంగాణకు తీవ్ర అధిక నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు.బడ్జెట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అనేక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కానీ, యూనివర్సిటీ ఏర్పాటుకు కానీ,భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ కి,ప్రాజెక్టుల,పరిశ్రమల స్థాపనకు కానీ అసలు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు.వెంటనే కేంద్ర బడ్జెట్ నీ సవరించాలని లేనియెడల దేశ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం.వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని.రమేష్, యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు.సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్,దొంగల.తిరుపతిరావు షేక్.మీరా,పిన్నిటీ.రమ్య, తాల్లపల్లి.కృష్ణ,సుధాకర్,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా, అర్బన్ మండల కార్యదర్శి బత్తుల.ఉపేందర్ ,జిల్లా నాయకులు నైమునిస.బేగం,అమరావతి,కుమారి,చింతల.రమేష్, టీ.ప్రవీణ్,సదానందం,పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.....

# మాయ లేడి బడ్జెట్

- పి.ఎస్.యూ.లు - ఎల్.ఐ.సి.కి ఎసరు
- ఢల్లీ, బీహార్ ఎన్నికల కోసం గాలం
- గిట్టుబాటు ధరలు - మద్ధతు ధరల ఊసేలేదు
- ధరల మంటకు పరిష్కారమేది

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**

**- తెలంగాణకు, ఖమ్మం జిల్లాకు మొండిచెయ్యి - నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, ఫిబ్రవరి 1, 2025 (శనివారం):- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్ మాయలేడిని మరిపించేలాగ ఉందని, ఢల్లీ, బీహార్ ప్రజల ఓట్లకు గాలం వేసే లక్ష్యంతో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్లో ద్రవ్యోల్బణం-ధరల మంటకు ఉపశమనం లేదన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గాయన్నారు. వ్యవసాయ రంగానికి, సంక్షోభానికి పరిష్కారం లేదు. కనీస మద్ధతు ధరల చట్టం, గిట్టుబాటు ధరల హామీ లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీకి కోత పెట్టారని, ప్రభుత్వరంగ సంస్థల, ఎల్.ఐ.సి. ఉసురు తీసే ఎఫ్.డి.ఐ.లకు 100 శాతం గేట్లు తెరిచారని, ప్రజా సంపదను కార్పొరేట్ తిమింగలాలకు, విదేశీ ఎం.ఎన్.సి.లకు దోచిపెట్టే కుట్రలకు బడ్జెట్లో మార్గం సుగమం చేశారని విమర్శించారు. ధరలు పెరిగి నిజ వేతనాలు పడిపోయి, 2017-18 నాటికి జీతాలు పడిపోతే 12 లక్షల ఆదాయ పరిమితికి పన్ను మినహాయింపుల గురించి గొప్పగా చెప్పటం విడ్డూరమన్నారు. పెట్రోల్, డీజిల్ లను జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకురాకుండా నిలువు దోపిడీకి పాల్పడుతూ మధ్య తరగతికి భారీ ఉపశమనం అనేది నిజం కాదన్నారు. తెలంగాణకు అన్యాయం చేశారని, విభజన హామీలు, బయ్యారం ఉక్కు పరిశ్రమ, భద్రాచలం-కొవ్వూరు రైల్వేల్కెను, జాతీయ రహదారుల ఊసేలేదన్నారు. మొత్తం దేశానికి ఉన్న అప్పు ఎంత? దానికి కట్టే వడ్డీలు ఎంత చెప్పలేదన్నారు. ...

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ SC సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**



ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లొ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్య గారికి ఇప్పుడు మాదిగ జాతి గుర్తుకు వచ్చిందా లేక స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులం గురించి మాట్లాడుతునరో అర్థం కావటం లేదు మాదిగ ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది దానికి సాక్ష్యం సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ లొ మా ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ప్రకటన చేశారు దాని కొనసాగింపుగా ఏక సభ్య కమిషన్ ను నియమించి న్యాయ పరంగా ఎలాంటి చిక్కులు లేకుండా చేయటనే ప్రభుత్వం పని చేస్తుంది. మాదిగ ఏబీసీడీ అమలు చేసి తీరుతుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది తప్పకుండ అమలుచేసి తురితుంది. మీరు 10 సం,,లు అధికారం లో ఉండి ఏమి చేశారు మాదిగ జాతి కానీ దళితలు కానీ, మాదిగ మంత్రి లేకుండా చేసిన పార్టీ మీ పార్టీ ఆ రోజు మాదిగ జాతి గుర్తుకు రాలేదా, మాదిగ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య ను తొలగించినప్పుడు మాదిగ జాతి గుర్తుకు రాలేదా మాజీ ఎమ్మెల్యే గారికి, ఎస్సీ కార్పొరేషన్ అసలు ఉందొ లేదో తెలియదు మీ ప్రభుత్వం లొ, ఒక్క దళితడు కి లోన్స్ రాలేదు, ఇండ్లు ఏమి ఇవ్వలేదు దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని ఒక్క ఎకరం కూడ ఇవ్వలేదు అప్పుడు మీరు ఏమి చేసారు, అప్పుడు జాతి ఏమయినది, దళిత బంధు కూడా ఆ రోజు మరియమ్మ లాక్ అప్ డెత్ జరిగితే అప్పుడు %జూరా% నాయకులగా భట్టి విక్రమార్కు గారు పోరాటం చేస్తే దళిత బంధు వచ్చింది మీరు గాని మీ పార్టీ నాయకులు పోరాటం చేస్తే రాలేదు, మాదిగ జాతి ఎక్కువ ఉన్న నియోజకవర్గం లొ మీరు మాదిగ అయివుండి కూడా మీరు ఓటమి పొందారు అంటే సత్తుపల్లి లొ కాంగ్రెస్ పార్టీ కి మాదిగ జాతి ఓట్లు వేసి గెలిపించారు అప్పుడైనా మీకు అర్థం కావాలి కదా మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది అని ఇప్పుడు మీరు కొత్తగా కాంగ్రెస్ పార్టీ నీ మాదిగ జాతి నుండి వేరు చేయాలనే మీ మాటలను మాదిగ జాతి నమ్మారు మిమ్మల్ని మీ పార్టీ నీ నమ్మరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లొ జిల్లా లొ కాంగ్రెస్ పార్టీ కే దళితలు మాదిగలు ఓట్లు వేసి భట్టి విక్రమార్కు గారు శ్రీనివాస రెడ్డి గారు తుమ్మల నాగేశ్వరావు గారు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నాయకత్వం లొ అత్యదిక సీట్లు గెలుస్తాంమని తెలియజేస్తున్నం. ఈ సమావేశం లొ దళిత నాయకులు వంగూరి రవి, కొలికపింగు సుదర్శన, తోళ్ళ రాకేష్, కుక్కల నరేష్, కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు...

## ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని వినతి

**మధిర కరపత్రం ప్రతినిధి:-**

మధిర మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న ఉపాధిహామీ సిబ్బందికి గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని, కుటుంబ పోషణ కూడా భారంగా ఉందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు నెలల జీతాలు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసులను పంపించాలని కోరుతూ ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎం పి డి ఓ బి వెంకటేశ్వర్లు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు



. రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు శనివారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జి లు ధరించి పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏ పి ఓ సూదిని జానకిరామిరెడ్డి, జె ఇ బొల్లెద్దు విజయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రేలచర్ల అనిల్ కుమార్, బోడేపూడి వాణి, గుజ్జర్లపూడి శాంతయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లు సుగ్గల గిరీష్, అదరం సుజాత లు పాల్గొన్నారు...

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 02 2025

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం (టి పి యు ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**- ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం**

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 1.**
మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పద్మశాలీయుల ఆరాధ్యదైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవము వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన మరియు విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలిలను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై సింగరేణి సంస్థ ఆర్జీ2 జనరల్ మేనేజర్ చే సన్మానించబడిన ఓసి3 అసిస్టెంట్ సూపరింటెన్డెంట్ (క్లరికల్) గా పనిచేస్తున్న మెండే లక్ష్మయ్య-అనూష దంపతులు, సెక్యూరిటీ జమేదారుగా పనిచేస్తున్న వాయిలాల రమేష్-తిరుమలదేవి దంపతులను, 25 సంవత్సరాలుగా ఆక్టివ్ మైన్స్ రెస్క్యూ ట్రేనుడు పర్సన్ గా పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ అవార్డు పొందిన హెడ్






ఓవర్మన్ ఎలిగేటి ఆనందం-సుజాత దంపతులు, ఓవర్మన్ పేరాల శ్రీనివాస్ మరియు పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారిచే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వోడ్నాల శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆడెపు శారద, హెడ్ కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశం, కానిస్టేబుల్ వెంగళ అభిషేక్ లను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, వందలసంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు. మొదట మార్కండేయ ఫోటోకు పూలమాలతో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలిచ్చి, మీఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు తాటిపాముల రమేష్, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, ఆడెపు శారద, సహాయ కార్యదర్శి బండి శ్రీనివాస్, చింతకింది రమేష్, కన్నం వెంకటేష్, తాటిపాముల కిషన్, గోనె విశ్వనాథం, కోట అశోక్, తాటిపాముల పోచాలు, మేన మహేందర్, బూర్ల వేణుగోపాల్, భీమయ్య సిరిపురం శ్రీధర్, భూలక్ష్మి సిహెచ్ రమేష్, బూర్ల నారాయణ, పృథ్వీరాజ్, సతీష్, రాజేశం తదితర పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

# రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ ఎల్ బి నగర్ మరియు ఉప్పల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్

**కరపత్రం రంగారెడ్డి జిల్లా: ఎల్బీనగర్. ఫిబ్రవరి 1**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్. ఈ రోజు ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ కార్యాలయాలను మరియు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా మరియు ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత





త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు.ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, మరియు అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ రోజు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.
2

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వొడితల ప్రణవ్ మధ్య ఆధిపత్య పోరునడుస్తుంది.....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట పీబ్రవరి 01....**
జమ్మికుంట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మధ్య అధిపత్య పోరులో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యల్ని ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని గందరగోళ పరిస్థితి నియోజకవర్గ మొత్తం నెలకొంది అని, దానికి నిదర్శనం హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జమ్మికుంట ఎంపీడీఓ ఆఫీస్ లో 24 జనవరి 2025 శుక్రవారం రోజున కళ్యాణ లక్ష్మి చెక్కులు 86 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు, వాటిలో 30 చెక్కులు 24 తారీఖున లాస్ట్ డేట్ రోజున ఇవ్వడం వలన కేవలం స్టేట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న తొమ్మిదిమంది లబ్ధిదారులకు మాత్రమే చెల్లుబాటు



అయ్యాయని, మిగతా 21 మంది లబ్ధిదారులకు వివిధ బ్యాంకుల్లో ఖాతా కల్గి ఉండటం వలన వారికి చెక్కులు చెల్లుబాటు కాలేదని, వాటిని మళ్ళీ రెవెన్యూ అధికారులు రెవెన్యూ డివిజన్ అధికారికి వాపస్ పంపినట్లు ఆరోపించారు, చెక్కులపై మూడు నెలల గడువు ఉన్న వాటిని మూడు నెలలుగా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు నిర్లక్ష్యం చేశారని, హుజూరాబాద్ ఎమ్మెల్యే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు, కేవలం రాజకీయాలు ఎన్నికల టైం లో చేయాలని గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసే వారధి గా ఎమ్మెల్యే ఉండాలని డిమాండ్ చేశారు, ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని, అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు,ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకూర్, గరేపల్లి నిరూపరాణి,ఇటుకల స్వరూప, బూరుగుపల్లి రాము, ఠాకూర్ రాకేష్ , ఉడుగుల మహేందర్, కొమ్ము అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, జొర్క శ్రీనివాస్, బల్సుకురి రాజేష్, బొజ్జ శరత్ , పసునూటి శివ నాగరాజు, కొండపర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్ ,కోడూరి శ్రీకాంత్,రోషన్ , సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# గాజుల శంకరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి....

**- మహనీయుల త్యాగాలను గుర్తించండి...**
**- బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్ కుమార్...**

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 1**
బీసీ మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయాలని, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరిన జక్కని సంజయ్ కుమార్. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడారు. శంకరపట్నం మండల కేంద్రంలో గాజుల శంకరయ్యనల్ల నరసింహులు, బత్తిని మొగిలే గౌడ్, బెల్లి లలితక్క, పారుపల్లి వైకుంఠపాతి విగ్రహాలను వారి వారి స్వగ్రామాలలో ఏర్పాటు చేయాలని,ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరులైన బీసీ మహనీయుల విగ్రహాలను వారి వారి స్వగ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ హైదరాబాదులోని బంజర హిల్స్




మంత్రి పొన్నం నివాసంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, ముఖ్య నాయకులు కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసం విరోచిత పోరాటాలతో సేవ చేసి, అమరులైన నేటికీ తగిన నివాళులు దక్కని బీసీ మహనీయులైన నల్ల నరసింహులు, బత్తిని మొగిలే గౌడ్, బెల్లి లలితక్క, గాజుల శంకరయ్య, పారుపల్లి వైకుంఠపాతి విగ్రహాలను వారి వారి స్వగ్రామాలలో నెలకొల్పాలని వారు చేసిన త్యాగాలకు నిజమైన నివాళులుగా ఈ కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, కరీంనగర్ జిల్లా కన్వీనర్ చిలకమరి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుని జన్మదినం సందర్భంగా నిత్యవసర వస్తువుల పంపిణీ

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 1.**



ఓసిపి 2 లో పనిచేస్తున్న ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని, అర్జి 3 ఏరియా జిఎం కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం ఎల్లంకి రామారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, మధురమైన క్షణాలను ఒక మంచి జ్ఞాపకంగా అందివ్వడానికి కృషి చేస్తున్న యువబలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, కూరగాయలు అందివ్వడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. మీరు కూడా మీ మధురమైన క్షణాలను సాటి వారికి సహాయం చేసి మధురమైన జ్ఞాపకాలుగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతి యాదవ్, సింగరేణి యువ బలగం సభ్యులు మొత్తుకురి రాజు, తాటి సదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ & ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ ను కలిసిన ఆర్జి-3 జి.యం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 1.**



సింగరేణి సంస్థ అటవీ, పర్యావరణ సలహాదారు ఎం.సి.ఫర్గెయిన్ శనివారం రామగుండం రీజియన్ లో పర్యటించారు. పదవీ బాధ్యతలను స్వీకరించిన తర్వాత మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా వారిని ఇల్లందు క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, తదితరులు ఉన్నారు.

# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 1.**



జనగామ జిల్లాలోని చిల్పూర్ గుట్ట, శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు జరిగిన కల్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వైష్ణవి వెంకటస్వామి దంపతులు ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘ మాసంలో ప్రారంభమయ్యే మొదటి శనివారం కావడంతో ఈరోజు జరిగిన కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించిన పెద్దపల్లి ఎమ్మెల్యే.



**కరపత్రం రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 1.**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎలిగేడు మండలం నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు, దూళికట్ట, బురహన్మియాపేట గ్రామాలను శనివారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించిన అనంతరం గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే సమస్యలను పరిష్కారం చేస్తానని పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ముందుగా పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కారించారు.బూరహనీమియాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దామోదర్ రెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు,మాజీ సర్పంచ్ లు సింధుజ , వెంకటేశ్వర్ రావు, వామన్ రావు,పర్శరాములు గౌడ్, మరియు తిరుపతి గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, రంగు శ్రీనివాస్, వెంకటేష్, పుల్ల రావు, వెంకటేశ్వర్ రావు, రాజానర్స్, భూమేష్, అమ్ముల రమేష్,వెంకట్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, అనిల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.